# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం, మార్చి 18, 2026 పేజీలు : 9


## వారపు వడ్డీ విష వలయం నుండి
# సామాన్యులకు విముక్తి

– వడ్డీ ముఠా గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీసులు

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 17. (ప్రజాజ్యోతి)**

ప్రతీరోజు సూర్యుడు ఉదయించడం లోకానికి వెలుగును పంచడానికే కావచ్చు.. కానీ అప్పులు చేసిన పేదవారికి మాత్రం మరొక రోజు వడ్డీ పెరిగింది అనే భయం కోసమే. ఆపద సమయంలో చేబదులు అడిగితే, "మేమున్నాం" అని కొండంత అండగా కనిపించే వడ్డీ వ్యాపారులు, తీరా సమయం గడిచేకొద్దీ నోరు తెరిచిన బకాసురుల్లా మారిపోతున్నారు. సామాన్యుడికి ఉన్న అత్యవసరాన్ని, అతడు ఇంకెక్కడికీ వెళ్లలేడనే నిస్సహాయతను ఒక 'అలుసుగా' తీసుకుని, వారి రెక్కల కష్టాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకుంటున్నారు. ఒక సామాన్య ఆటో డ్రైవర్.. ప్రతీ రోజు రాత్రి, పగలు తేడాలేకుండా ఎండనక, వాననక కష్టపడితే వచ్చే ఆ నాలుగు వందల రూపాయల కోసమే అతని ఆరాటం. కానీ, ఆ సంపాదన ఇంటికి

-మిగతా 2లో..



జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ
## అభివృద్ధి, ప్రణాళికలు
– అదనపు కలెక్టర్ మధుమోహన్




2 లో

## సీర్నాపల్లి సంస్థానం
# వీరత్వం

- 1905లో రైలు మార్గం..!
- బ్రిటిష్ సామ్రాజ్యంతో పోరాటం..!
- రైలు మార్గాన్ని వేయించిన వీరవనిత...!
- సిర్నాపల్లి దొరసాని..!
- ప్రజా జ్యోతి ప్రత్యేకం



**రామారెడ్డి మార్చ్ 17 (ప్రజాజ్యోతి)** నిజాం ప్రభుత్వాలకు విధేయంగా కొనసాగిన సంస్థానం. గతంలో ఉమ్మడి జిల్లాగా నిజామాబాద్ కేంద్రంగా ఇందల్వాయి మండలంగా సీర్నాపల్లి సంస్థానం ఉన్నది. ఇది ఒక చిన్న గ్రామం. సంస్థానం ముఖ్య కేంద్రంగా కొనసాగినందున చరిత్ర,సృష్టించింది. 1687లో గోల్కొండ రాజ్యాన్ని ఔరంగజేబు జయించినప్పుడు సిర్నాపల్లి సంస్థానం ఏర్పడింది. ధర్పల్లి, భీమ్గల్ , ఇందూరు గా నిజామాబాద్ అప్పుడు,ఇందల్వాయి,జానకంపేట, నవీపేట, రెంజల్ , యాంచ, బాసర వంటి 141గ్రామాలు ఈ సంస్థానం అధీనంలో ఉండేవి.సంస్థాన మూల పురుషుడు

-మిగతా 2లో..

# సీర్నాపల్లి సంస్థానం వీరత్వం

చెన్నారెడ్డి. 17 ఈ సంస్థానానికి సుమారు 400 సంవత్సరాల చరిత్ర ఉన్నది.మూలపురుషుడు చెన్నారెడ్డి,రాజధాని సిర్నాపల్లి
ఇంటిపేరు శీలం చీలం
వివరాలు ఇలా సంస్థాన మూలపురుషుడు చెన్నారెడ్డి జన రంజకంగా పరిపాలన చేసి వ్యవసాయ అభివృద్ధికి తటాకాలు కుంటలు బావులు తవ్వించాడు. చెన్నారెడ్డి కుమారుడు రఘుపతిరెడ్డి. తండ్రి తరువాత పరిపాలనకు వచ్చిన రఘుపతిరెడ్డి తండ్రి బాటలోనే వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తూ గ్రామాలను కూడా అభివృద్ధి చేశాడు.
రఘుపతిరెడ్డి తనయుడు రెండవ చెన్నారెడ్డి. ఇతడి తనయుడు రామిరెడ్డి. ఇతడు అడవులను కొట్టించి వ్యవసాయ యోగ్యమైన భూమిని తయారు చేసి రైతులకు ఉచితంగా పంచిపెట్టాడు. రామిరెడ్డి తనయుడు రెండవ రఘునాథరెడ్డి. ఇతడి కుమారుడు మూడవ చెన్నారెడ్డి. రెండవ రఘునాథరెడ్డి అకాల మరణంతో భార్య పరిపాలనకు వచ్చింది. ఆ తరువాత మూడవ చెన్నారెడ్డి పరిపాలనకు వచ్చాడు. మూడవ చెన్నారెడ్డి కుమారుడు వెంకటరెడ్డి. వెంకటరెడ్డి కుమారుడు నాలుగవ చెన్నారెడ్డి. నాలుగవ చెన్నారెడ్డి మరణం తర్వాత అతడి భార్య ఉషమ్మ పాలనా బాధ్యతలు తీసుకుంది. ఈమె వీరనారి. ధైర్య సాహసాలు ఉన్న వనిత.

**రాణి ఉషమ్మ ....!**

రాణి ఉషమ్మ వీరత్వం గురించి చెప్పుకుంటే 1762 - 1803 మధ్య హైదరాబాద్ రాజ్యాన్ని నవాబ్ మీర్ నిజాం అలీఖాన్ సిద్దిఖి అసఫ్ జా పాలించాడు. 1795 లో మరాఠ పేష్వా మాధవరావు కు నిజాం ఆలీ ఖాన్ కు యుద్ధం జరిగింది. ఈ యుద్ధం పేరు ఖర్దా ఈ యుద్ధంలో నిజాం ఆలీ ఖాన్ఓడిపోయాడు. దైలతాబాద్, ఔరంగాబాద్, సోలాపూర్ లను వారికి అప్పగించి, 3 కోట్ల రూపాయల నష్టపరిహారం చెల్లించాడు.నిజాం అలీఖాన్ ఖర్దా యుద్ధం జరిపినప్పుడు, రాణి ఉషమ్మ ఆయుధాలు ధరించి స్వయంగా యుద్ధంలో పాల్గొన్నది.నిజాం ప్రభువుపై నిర్మల్ దుర్గాధిపతితిరుగుబాటు చేసినప్పుడు కూడా యుద్ధంలో సహకరించింది. రాణి ఉషమ్మ తర్వాత రాజారాం,రాజారాంరెడ్డి సంస్థానాధీశుడయ్యాడు.రాజారామ్, రాజారాంరెడ్డి భార్య జానకమ్మ .ఈ దంపతుల కుమారుడు మూడవ రఘుపతిరెడ్డి.ఇతడి భార్య మంగమ్మ ఈ దంపతుల కుమారుడు రాజా ప్రతాపరెడ్డి. ఈ ప్రతాపరెడ్డి భార్యనే సంస్థానంలో ప్రఖ్యాతి గాంచిన శీలం జానకిబాయమ్మ.

**రఘుపతిరెడ్డి తర్వాత..!**

సంస్థానం కొన్నాళ్ళు నర్సాగౌడ్ అధీనంలో ఉండేది. ఆ తర్వాత శీలం ప్రతాపరెడ్డి ఆధీనంలోకి వచ్చింది. అని కొందరు రాసారు.కానీ వివరాల్లోకి వెళ్తే నిజమాబాద్ ప్రాంతానికి చెందిన రాజా నర్సాగౌడ్ గొప్ప దానకర్ణుడు.వీరి జీవితకాలం 1866- 1948 వరకు. జానకిబాయమ్మ సంస్థానాన్ని పాలిస్తున్న సమయంలో నర్సాగౌడ్ జన్మించారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా సహాయం అందించాడు.నిజామాబాదులో మొదటి నీటిట్యాంకు నిర్మాణంలో జానకీబాయమ్మ ఆధ్వర్యంలో సహకారం అందించాడు.ఏడవ నిజాం నుండి రాజా బిరుదును పొందాడు.

**శీలం జానకీబాయమ్మ పాలన..!**

బాన్సువాడ మండలం పిట్టం గ్రామానికి చెందిన లింగారెడ్డి కుమార్తె శీలం జానకిబాయమ్మ. 12 ఏళ్ల వయసులోనే రాజ ప్రతాపరెడ్డి తో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొన్నాళ్లకే ప్రతాపరెడ్డి కాలం చేశాడు. ఆ విధంగా 12 ఏళ్ల వయసులోనే పాలనకు వచ్చిన శీలం జానకిబాయమ్మ 1859 నుండి 1920 వరకు 60 ఏండ్లు సంస్థానాన్ని గొప్పగా పాలించింది. 1921లో జానకీబాయమ్మమరణించింది

**ముఖ్యంగా శీలం..!**

జానకిబాయమ్మ ప్రతాపరెడ్డి దంపతులకు సంతానం లేకపోవడంతో,జానకిబాయమ్మ తన తమ్ముడి,కుమారుడైన రఘుపతిరెడ్డిని దత్తత తీసుకుంది.ఈ రఘుపతిరెడ్డి భార్య మంగమ్మ. ఈ దంపతులకు కూడా సంతానం కలగకపోవడంతో రామలింగారెడ్డిని దత్తత తీసుకున్నారు. వనపర్తి రాజా రెండవ రామేశ్వరరావు కుమార్తె జానమ్మ రామలింగారెడ్డిని 1916 లో వివాహం చేసుకుంది. ఈ వివాహం సందర్భంగానే పెళ్లికి వచ్చిన పెద్దలతో మాట్లాడి రాజబహదూర్ వెంకటరామిరెడ్డి రెడ్డి హాస్టల్ నిర్మాణానికి అంకురార్పణ చేశారు.రాజా రామలింగరెడ్డి, జానమ్మల కుమారుడు శీలం రాంభూపాల్ రెడ్డి. వీరు ఐ.ఎ .ఎస్ అధికారిగా పదవీవిరమణ చేసి 2013లో మరణించారు. వీరి కుమార్తె అనురాధారెడ్డి.పింగళి వారి కోడలు. ఆమె సాంస్కృతిక వారసత్వ సంస్థ ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ కల్చరల్ అండ్ హెరిటేజ్ కు కన్వీనరుగా మంచి పేరు
సంపాదించుకున్నారు.

సిర్రాపల్లి దొరసానిగా..!

జానకీబాయి పగటి మషాల్ దొరసానిగా ప్రసిద్ధి చెందింది. . పగటి మషాల్ అంటే పగలే దివిటీలు వెలగటం అని అర్థం. పగటిపూట దివిటీలతో పల్లకీలో వెళ్ళడం అత్యున్నతమైన రాజగౌరవం. తెలంగాణలో కొందరు దొరలు కూడా పగటి మషాల్ దొరలుగా కొనసాగారు.అనుచరులతో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజల బాధలను స్వయంగా తెలుసుకునేది. ఇందుకు గుర్రంపై బయలుదేరేది.
సంస్థాన పాలనలో లింగన్న పట్వారి కీలక పాత్ర పోషించాడు. తన సిబ్బంది సహాయ సహకారాలతో
జానకీబాయమ్మ ఆనాటి పాలన విధివిధానాలలో భాగంగా తన ఆధీనంలో ఉన్న గ్రామాల నుండి పన్నులు వసూలు చేసి, నిజాం ప్రభువుకి నిజాయితీగా లెక్కలు అప్పజెప్పేది. ఆ విధంగా నిజాం ప్రభువు అభిమానాన్ని చూరగొన్నది. నిజాం ప్రభు అండదండలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది.ఇందులో భాగంగా చెరువులు కుంటలు బావులు, కాలువలు తవ్వించింది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది.ఇందల్వాయి చెరువు, మంచిప్ప చెరువు, జానంపేట చెరువు, నల్లవెల్లి మత్తడి, దోన్కల్ కాలువ, లోలం చెరువు నిర్మించారు.సిర్నాపల్లి గడితో పాటుగా , పాతగంజ్లోని క్లాక్ టవర్ , నవీపేట గడి, నిర్మించారు.రఘునాథ ఆలయం,రఘునాథ చెరువు, ఖిల్లా రామాలయం, ఇందల్వాయి రామాలయం, జానకంపేట,లక్ష్మీనరసింహస్వామి ఆలయాలను పునరుద్ధరణ చేశారు.రాజ్యంలో ఒకానొక సమయంలో కరవు ఏర్పడింది. ప్రజలు తిండి గింజలులేక అల్లాడిపోతున్నారు. ఇటువంటి దుర్భర పరిస్థితిలో నిజాం దూతగా ఒక అధికారి పన్ను వసూలుకు సంస్థానంలోకి వచ్చాడు. ప్రజలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసాడు. జానకీబాయమ్మ అధికారిని బండికి కట్టేసి ఊరు బయటకు పంపించి ప్రజాబంధువుగా నిరూపించుకుంది.

**పర్యాటక ప్రాంతంగా సిర్నాపల్లి..!**

జలపాతం జానకిబాయమ్మ నిర్మించినదే.నిజామాబాద్ బోధన్ దగ్గర ఉన్న జానకంపేట గ్రామాన్ని జానకిబాయమ్మ తన పేరిట నిర్మించింది. జనవాసాలకు స్థలాలను కేటాయించింది.నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్ అసఫ్ జా 6వ 1899 లో హైదరాబాద్-బోధన్ - మీదుగా మన్మాడ్ రైల్వే లైన్ను తలపెట్టారు. జానకీబాయమ్మ నిజాం ప్రభువు దగ్గర తన పరపతి ఉపయోగించి రైల్వేలైనును సిర్నాపల్లి, ఇందూర్ మీదుగా మళ్ళించారు.

**ఫలితంగా 1905 లోనే సిర్నాపల్లికి రైలు..!**

సౌకర్య భాగ్యం కలిగింది. ఇందుకు కృతజ్ఞతగా జానకీబాయమ్మ ఇందూరు పేరును నిజాం పేరుమీద నిజాం బాద్ మార్చింది. కాలక్రమేనా ఇదే నిజామాబాదుగా మారిపోయింది.జానకీబాయమ్మ గురించి రెండు కథనాలు కూడా ప్రచారంలో ఉన్నాయి.
1 )రాణీ జానకీబాయి వేల్పూరు సంస్థానానికి చెందిన రేకులపల్లి కుటుంబపు ఆడపడుచు అని ప్రచారంలో ఉన్నది. 2) నిజాం దగ్గర పనిచేసే ఒక అధికారి వేట కోసం అడవిలోకి ఒంటరిగా వెళ్ళి దారి తప్పాడు.కట్టెల కోసం వచ్చిన ఒక పన్నెండేళ్ళ అమ్మాయి ఆ అధికారిని క్షేమంగా అడవినుండి బయటకు తీసుకు వచ్చింది . చురుకుదనం చూసిన ఆ అధికారి నిజాం రాజుతో సంప్రదించి, సంబంధిత సిర్నాపల్లి సంస్థానానికి ఆ బాలికకు అప్పగించాడని ఒక కథనం. 3) నీవు సిర్నాపల్లి దొరసానివా? నీవు సిర్నాపల్లి దొరసానివిలే నీకేం తక్కువ?ఆమె ఏమైనా సిర్నాపల్లి దొరసానా?వంటి నానుడులు సామెతలు కూడా స్థానికంగా ప్రచారంలో ఉన్నాయి.

గడి నిర్మాణం..!

దాదాపు 5 ఎకరాల్లో 1910--13లలో సిర్నాపల్లి గడి నిర్మాణం జరిగింది. ఇండో-- యూరోపియన్ నిర్మాణశైలితో ఈ గడీ నిర్మితమైంది .లోపల 20 గదులు, ఆకాలంలోనే వాటంతట అవే మూసుకునే తలుపులు, శత్రువులు దాడి చేసినప్పుడు,తప్పించుకోవడానికి రహస్య మార్గాలు ఉన్నాయి.భవనం ముందు భాగంలో నిర్మించిన ఆర్చీల డిజైన్ లను గోదీప్ డిజైన్లు అంటారు. ఈ నిర్మాణాలు ఎక్కువగా పశ్చిమ యూరప్ ప్రాంతాల్లో రాజ కుటుంబాల్లో కనిపించేవి. అట్లాగే చలికాలం వెచ్చగా, వేసవికాలం చల్లగా, ఉష్ణోగ్రతలు సమతూకంలో ఉండే సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి సిమెంట్, స్టీల్, కాంక్రీట్ వాడకుండా ఈ గడీని ఆణువణువునా ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

సీర్నాపల్లి సంస్థానాదీషులు..!

ప్రజాబంధువులు. గొప్పగా పరిపాలన సాగించారు. 1948లో ఈ సంస్థానం హైదరాబాద్ సంస్థానంతో పాటుగా భారతీయునియంలో విలీనం అయ్యింది. సిర్నాపల్లి గడిని ప్రభుత్వానికి అప్పగించారు. అవిధంగా గడి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ప్రభుత్వ పాఠశాలగా సేవలు అందించింది. ప్రస్తుతం అందిస్తూనే ఉంది

## వారపు వడ్డీ” విషవలయం నుండి సామాన్యులకు విముక్తి

చేరకముందే రోడు మీద పొంచి ఉంటాడో ‘వడ్డీ బకాసురుడు’. “వారం తిరిగింది.. వడ్డీ ఏది?” అంటూ గర్జించే ఆ గొంతు వింటేనే ఆ పేదవాడి గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి. సహాయం పేరుతో మొదలయ్యే ఈ బంధం, చివరకు ప్రాణాలు తీసే మృత్యుపాశంలా మారుతోంది.
ముఖ్యంగా ఈ ‘వారపు వడ్డీల’ విషవలయం సామాన్యుడి రక్తాన్ని జుర్రుకుంటోంది. వారం తిరగకముందే అసలు కంటే ఎక్కువ వడ్డీని గుంజుతూ అమాయక ప్రజల జీవితాలను వీరు చిన్నాభిన్నం చేస్తున్నారు. తాజాగా కామారెడ్డి టౌన్ పోలీసులు పక్కా సమాచారంతో ఈ ముఠాను పట్టుకోవడం జరిగింది. బ్యాంకుల వద్ద మాటు వేసి, అత్యవసరంగా లోన్లు కావాల్సిన ఆటో డ్రైవర్లు, రైతులు మరియు నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని, అప్పులు ఇస్తామంటూ ఆశ చూపి, ముందస్తుగానే వడ్డీ పేరుతో నగదు వసూలు చేస్తూ ఈ గ్యాంగ్ వంచనలకు పాల్పడుతోంది. కేవలం కామారెడ్డిలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని వెస్ట్ గోదావరి, రాజమండ్రి వంటి ప్రాంతాల్లోనూ వేళ్లూనుకున్న ఈ ముఠా నుండి వందలాది ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, వేలిముద్రల పత్రాలు మరియు బంగారాన్ని అంతేకాకుండా వారు ఉపయోగిస్తున్న ఒక నంబర్ ప్లేట్ లేని ఒక వాహనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా సత్తి సాయిరామ్, తలారి రాజు వంటి నిందితులు బాధితులను వారం వారం అసలుతో సహా కట్టాలని బెదిరిస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్రమంలో పోలీసులు పకడ్బందీగా దాడి చేసి వారిని కటకటాల్లోకి నెట్టారు.
అయితే, “అన్యాయం ఎంతో కాలం సాగదు” అని నిన్నటి పోలీసుల చర్య నిరూపించింది. బాధితుడు ధైర్యంగా ముందుకు వచ్చి కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుల ఆట కట్టించారు. నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి జైలు ఊచల వెనక్కి నెట్టడమే కాకుండా, వారి వద్ద బందీలుగా ఉన్న వందలాది ప్రామిసరీ నోట్లు, చెక్కులు, నగదు మరియు బంగారం, వాహనం స్వాధీనం చేసుకున్నారు. చట్టం ఎవరినీ వదలదని పోలీసులు గట్టి హెచ్చరిక జారీ చేశారు. బాధితులు భయపడకుండా పోలీసులను ఆశ్రయిస్తే, ఇలాంటి అరాచక శక్తుల పీడ వదిలించడం సాధ్యమేనని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

## జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, ప్రణాళికలు

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 17. (ప్రజాజ్యోతి)**

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు.
ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగం తో గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.
గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతుల పై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని,
అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.
ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు.
ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి ఎంఎంఎస్ పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు.
జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ లో సీఈఓ చందర్, సిపిఓ రఘునందన్, డిపిఓ మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయాలి: బీజేపీ ఆందోళన

**రాజంపేట మండలం, మార్చి 17 (ప్రజా జ్యోతి)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు ఇప్పటికీ అమలు కాకపోవడం దురదృష్టకరమన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి వంటి పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని, రైతులు, మహిళలు, పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. పెన్షన్లు పెంచుతామని చెప్పి అమలు చేయలేకపోయారని, ఇండ్ల నిర్మాణం, విద్యా భరోసా వంటి హామీలు కూడా గాలికొదిలేశారని విమర్శించారు. ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిట్ల శీను, ఉప సర్పంచ్ సాయిరెడ్డి, అరుణ్ గౌడ్, గ్రామ అధ్యక్షులు గుర్రాల రాము, నర్సింలు, బూత్ అధ్యక్షులు బాలయ్య, సంతోష్, మనోహర్ రెడ్డి, కుమ్మరి శేఖర్, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించి హత్యాయత్నం నిందితునికి 10 ఏళ్ల జైలు శిక్ష

**- రూ.5,000 జరిమానా విధింపు**
**- బాధితుడి కోసం నిలిచిన చట్టం**
**- కుల దూషణ కేసులో కఠిన తీర్పు**
**- జిల్లాఎస్పీ యం.రాజేష్ చంద్ర,**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 17. (ప్రజాజ్యోతి)**
పిర్యాదుదారుడు సర్కిల్ నాగరాజు, తండ్రి, సాయిలు, వయసు 36 సంవత్సరాలు, కులం ఎస్సీ (మాదిగ), వృత్తి మున్సిపల్ వర్కర్, నివాసం కామారెడ్డి. గత మూడు సంవత్సరాలుగా తన అన్నయ్య సర్కిల్ చంద్రశేఖర్ (వయసు 39, ఎస్సీ--మాదిగ, లేబర్, హరిజనవాడ) మరియు షేక్ దావూద్ (రా/శీ బాబు, ఇంద్రనగర్) లేబర్ పనిలో పరిచయం ఏర్పడి స్నేహితులుగా ఉన్నారు.తేదీ 08-02-2021 న మధ్యాహ్నం సుమారు 12.00 గంటల సమయంలో చంద్రశేఖర్ హరిజనవాడకు వెళుతుండగా, మార్గమధ్యంలో నిందితుడు షేక్ దావూద్ మందు తాగాలని ఒత్తిడి చేసి అజంపురా సెంటర్‌కు తీసుకెళ్లి డబ్బులు ఇవ్వమని అడిగాడు. డబ్బులు లేవని చెప్పినప్పటికీ, బాధితుడి వద్ద ఉన్న సుమారు రూ.1,500 గమనించి ఆ డబ్బులు బలవంతంగా గుంజుకొని, అనంతరం కులం పేరుతో దూషిస్తూ కంకర రాయితో తల మరియు ముఖంపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో గాయపడిన చంద్రశేఖర్‌ను వెంటనే గాంధీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. ఈ విషయమై ఫిర్యాదుదారుడు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



అనంతరం కుటుంబ సభ్యులు, కాలనీవాసులు మరియు చుట్టుపక్కల వారిని విచారించి, సరైన సాక్ష్యాలను సేకరించి నిందితుడు షేక్ దావూద్ (తండ్రి బాబు, ఇంద్రనగర్) ను అరెస్టు చేసి, తదుపరి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు.
కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం, కులం పేరుతో దూషించి హత్యాయత్నం నేరం రుజువవడంతో, నిజామాబాద్ సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ (ఎస్సీ/ఎస్టి కోర్టు) టి. శ్రీనివాస్ నిందితునికి పది సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో పోలీసు తరఫున వాదనలు వినిపించిన పీపీ ఆర్. దయాకర్ గౌడ్ ని, కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన అప్పటి కామారెడ్డి ఎస్ఐ మధుసూదన్, అప్పటి కామారెడ్డి డీఎస్పీలు శశాంక్ రెడ్డి, సోమనాథం, ప్రస్తుత కామారెడ్డి ఎస్‌హెచ్‌ఓ నరహరి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లు ఏఎస్ఐ రాజేశ్వర్, శ్రీనివాస్, సీడీఓ ఎస్. విజయ్ కుమార్ లను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారు.

# ఉగాది పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం

**- నిర్వహణ శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని పిలుపు**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 17. (ప్రజాజ్యోతి)**
ఉగాది పండుగ సమీపిస్తున్న సందర్భంగా కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మధ్యాహ్నం ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో కామారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరహరి, సబ్ ఇన్స్పెక్టర్లు (ఎస్సైలు), హిందూ మత పెద్దలు, వివిధ వర్గాల నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉగాది పండుగను శాంతియుతంగా, ఆనందోత్సాహాలతో మరియు సౌహార్ద వాతావరణంలో నిర్వహించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. పండుగ సమయంలో ఎటువంటి వివాదాలు, గొడవలు లేకుండా పరస్పర గౌరవంతో జరుపుకోవాలని సూచించారు.ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తిన పక్షంలో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా, కామారెడ్డి వారాంతపు మార్కెట్‌లో ప్రతి సంవత్సరం నిర్వహించే ఎడ్ల బండ్ల కార్యక్రమంపై కూడా సమావేశంలో చర్చించబడింది. ఈ కార్యక్రమాన్ని క్రమబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలని పోలీస్ అధికారులు సూచించారు. ఎడ్ల బండ్లను సీరియల్ పద్ధతిలో నిలపాలని, ఎటువంటి గందరగోళం లేకుండా కార్యక్రమం



జరగాలని తెలిపారు.ఎడ్ల బండి యజమానులు తమ ఎడ్లను అదుపులో ఉంచుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎడ్లకు ఎలాంటి మత్తు పదార్థాలు (మందులు) ఇవ్వకూడదని స్పష్టంగా హెచ్చరించారు.పోలీస్ శాఖ తరఫున పండుగ మరియు కార్యక్రమం సమయంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు.అనంతరం ఏఎస్పీ కామారెడ్డి వారాంతపు మార్కెట్‌ను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.



# జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ





**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 17,బిక్కనూరు (ప్రజా జ్యోతి)**
భిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ ఆకస్మికంగా తనిఖీ చేశాడు. ఈ తనిఖీల్లో భాగంగా ఆసుపత్రి లోని ల్యాబ్, ఫార్మసీ, ల్యాబ్ వార్డు, అమ్మ ఒడి నిర్వహిస్తున్న విధానాన్ని, ఆసుపత్రి పరిసరాలను, ఆస్పత్రిలోని ప్రతి గదిని తిరిగి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను చేశాడు. ఆస్పత్రి లోని సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపాడు. అనంతరం ఆస్పత్రిలోని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును రికార్డులను పరిశీలించి, సిబ్బందికి అన్ని కార్యక్రమాలను 100% పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించాడు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి దివ్య, వైద్య విస్తరణాధికారి వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారం



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 17, భిక్కనూరు (ప్రజాజ్యోతి)**
బిక్కనూరు మండలంలోని అంతం పల్లి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు కొత్త మోటర్ ను బిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి ఈ వెంకటేశ్వర్, ఏఈ శ్రీనివాస్ లు హాజరయ్యారు. రానున్న వేసేవి నీ దృష్టిలో ఉంచుకొని గ్రామంలో తాగునీటి సమస్య నిర్మూలనకై నూతన మోటారు బిగించామని గ్రామ సర్పంచ్ వలకొండ మంజుల సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోల్కొండ శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# రాజంపేటలో నేడు మెగా హెల్త్ క్యాంప్



**రాజంపేట మార్చి 17 (ప్రజాజ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ప్రత్యేక మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్స్, కంటి, దంత, పీడియాట్రిక్స్ నిపుణులు పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిబిరం కొనసాగుతుందని చెప్పారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. రాజంపేట మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విజయ మహాలక్ష్మి కోరారు.

# చిన్న మల్లారెడ్డి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు

**కామారెడ్డి రూరల్ మార్చి 17 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో
213 పశువులకు టీకాలు -- పరిశుభ్రత కార్యక్రమం కూడా నిర్వహణ
కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వ్యాధులు వ్యాపించకుండా నివారించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, మొత్తం 213 పశువులకు గాలికుంటు టీకాలు విజయవంతంగా వేశారు.

ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి రాజు నాయకత్వం వహించగా, ఉప సర్పంచ్ స్వప్న గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాజేందర్, గ్రామ వార్డు సభ్యులు, వెటర్నరీ డాక్టర్లు రవి కిరణ్, ప్రవీణ్, బాలు మరియు వారి సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ పశువులకు టీకాలు వేయించుకోవడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యులు మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వంటి వ్యాధులు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, కాబట్టి ప్రతి రైతు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించడం ఎంతో అవసరమని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రధాన రహదారులను శుభ్రపరిచే కార్యక్రమాన్ని



కూడా నిర్వహించారు. చెత్తను తొలగించడం, రోడ్లను శుభ్రపరచడం ద్వారా గ్రామంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. పరిశుభ్రతతోనే అనేక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి మరియు పశువుల సంరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమం విజయవంతం కావడంతో అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

## మాల్తుమ్మెద గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయాలి

### -ఎంపీడీఓకు వినతి పత్రం అందజేత



**నాగిరెడ్డిపేట్,మార్చి17(ప్రజాజ్యోతి):**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మాల్తుమ్మెద గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయాలని మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ కు గ్రామపంచాయితీ పాలకవర్గ సభ్యులు అందజేశారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని సుమారు 20గ్రామాలకు సీసీ రోడ్డు మంజూరైన సమాచారంను వివిధ మాధ్యమాల ద్వారా తెలిసింది. అందులో మా గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు కాలేదని కావున మా యొక్క గ్రామానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు మంజూరు చేయాలనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాఘవపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన అధికారులు



### - త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని సూచన

**కామారెడ్డి రూరల్ మార్చి 17ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా అధికారుల బృందం సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ సుభాష్, ఏఈ రాము, ఎంపీఓ త్రివేద్ గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతి లబ్ధిదారు సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని డీఈ సుభాష్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని అధికారులు సమగ్రంగా పరిశీలించి ఎక్కడైనా పనుల్లో ఆలస్యం జరుగుతుంటే వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయితీ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో లబ్ధిదారులు తమ స్వంత ఇంటి కలను నిజం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వినీల, గ్రామపంచాయితీ



సెక్రటరీ, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అధికారులు గ్రామంలో పలు ఇళ్లను సందర్శించి లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సలహాలు ఇచ్చి పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని ప్రోత్సహించారు. ఇదే సమయంలో గ్రామంలో ఇంటి పన్నుల సర్వే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలను నమోదు చేస్తూ ఇంటి పన్నుల సర్వేను గ్రామపంచాయితీ సిబ్బంది చేపట్టారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులు సమకూర్చుకునేందుకు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని గ్రామ ప్రజలకు అధికారులు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థంగా అమలవ్వాలని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పెద్దాయిపల్లిలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**రాజంపేట మార్చి 17 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం పెద్దాయిపల్లి గ్రామంలో పాత, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన స్తంభాలను ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ కమిషెట్టి నరేష్ తెలిపారు. గ్రామంలో విద్యుత్ కేబుల్ కనెక్షన్లు మెరుగుపరుస్తూ, తక్కువ ఎత్తు గల మరియు దెబ్బతిన్న స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను బిగిస్తున్నట్లు చెప్పారు. అలాగే లూజ్ వైర్లను సరిచేస్తూ భద్రతా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్‌మన్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## తీర్మాన్ పల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్

**సదాశివనగర్, మార్చి 17 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం తీర్మాన్ పల్లి గ్రామంలో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి డాక్టర్ల బృందం చే గ్రామ సర్పంచ్ లాల్ సింగ్. ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ వద్ద ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో దాదాపుగా ఒక వంద 120 మందికి పైగా బీపీ షుగర్ పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ వారిలో కొంతమందికి కొన్ని రకాల టెస్ట్ స్కానింగ్లు ఆపరేషన్లు ఉన్నాయని తెలిపారు. వారికి ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి ఉచిత సేవలు చేసి పంపిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి. గ్రామ పంచాయతీ కార్యదర్శి డాక్టర్లు,నర్సింగ్ ఫార్మ సిబ్బంది పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## గాంధారిలో శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయాల అభివృద్ధికి భారీ విరాళాలు



**గాంధారి మార్చి 17(ప్రజాజ్యోతి )**

గాంధారి మండల కేంద్రంలోని సేవాలాల్ చౌరస్తాలో వెలసిన శ్రీ జగదాంబ దేవి, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామ్ రావు మహారాజ్ ఆలయాలు భక్తిపారవశ్యంలో కిటకిటలాడుతున్నాయి. ఆలయాల అభివృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు పెద్ద ఎత్తున విరాళాలు అందజేస్తూ ముందుకొస్తున్నారు. నేరల్ తాండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బస్సి రవీందర్ రూ. 1,02,000 విరాళం ప్రకటించారు. ఈ మొత్తంతో ఆలయంలో ప్రతిష్టించనున్న సింహం, నంది విగ్రహాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఆయన సేవలను కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన నేరల్ తాండా గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు తుదిదశకు చేరుకున్నాయని, త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇతర దాతలు కూడా తమ వంతు సహాయం అందించారు. తిప్పారం తండా సర్పంచ్ గంగారాం నాయక్, బిషన్ నాయక్ రూ. 1,51,111, సిద్దాపూర్ తండా సర్పంచ్ బాల్ సింగ్ రూ. 10,000, ఆదర్శ పాఠశాల యాజమాన్యం రూ. 11,000, కే.టి.ఎస్ పాఠశాల యాజమాన్యం రూ. 11,111, జింగూరి సురేష్ రూ. 11,000 విరాళాలు అందజేశారు. దాతల సేవలను ఆలయ చైర్మన్, మాజీ జడ్పీటీసీ శంకర్ నాయక్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లబానా యూత్ నాయకులు బస్సి నర్సింగ్, బస్సి జీవన్ సింగ్, సాతల్యి, మోతీరాం తదితరులు పాల్గొన్నారు. దాతల కుటుంబాలకు దేవతల ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.



# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద కుట్టు మిషన్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలి



కామారెడ్డి రూరల్ మార్చి 17 ప్రజా జ్యోతి

కామారెడ్డి పోస్టాఫీసును సందర్శించి పోస్టుమాస్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ పట్టణ శాఖ నాయకులుభారతీయ జనతా పార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నేడు కామారెడ్డి పట్టణంలోని పోస్టాఫీసును బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అమలు విధానం, లబ్ధిదారులకు అందజేయాల్సిన కుట్టు మిషన్ల పంపిణీపై పోస్టుమాస్టర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సంప్రదాయ వృత్తులను ప్రోత్సహించేందుకు, స్వయం ఉపాధిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా కుట్టు పని చేసే మహిళలు, దర్జీలు మరియు చిన్న వృత్తిదారులకు కుట్టు మిషన్లు, శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కామారెడ్డి పట్టణంలో కూడా అనేక మంది అర్హులైన లబ్ధిదారులు ఈ పథకానికి నమోదు చేసుకుని కుట్టు మిషన్ల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అయితే కొన్ని పరిపాలనా కారణాల వల్ల కుట్టు మిషన్ల పంపిణీ ఆలస్యం అవుతున్నట్లు సమాచారం అందడంతో బీజేపీ నాయకులు పోస్టాఫీసును సందర్శించి పోస్టుమాస్టర్‌ను కలిసి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధ్యమైనంత త్వరగా కుట్టు మిషన్లను అందజేయాలని కోరారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు సమయానికి అందితేనే వాటి అసలు ప్రయోజనం నెరవేరుతుందని తెలిపారు. ముఖ్యంగా చిన్న వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కుట్టు మిషన్లు అందిన తర్వాత అనేక మంది మహిళలు స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా పోస్టుమాస్టర్‌తో పథకం అమలు పరిస్థితులపై వివరంగా చర్చించిన బీజేపీ నాయకులు లబ్ధిదారుల జాబితా, పంపిణీ విధానం తదితర అంశాలపై సమాచారం తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఆలస్యం లేకుండా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కుట్టు మిషన్ల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని పోస్టుమాస్టర్ హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కామారెడ్డి పట్టణ శాఖ నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గాంధారిలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



గాంధారి మార్చి 17 (ప్రజాజ్యోతి)

దివ్యాంగుల్లో దాగి ఉన్న ప్రత్యేక ప్రతిభను వెలికితీయాలనే ఉద్దేశంతో గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీహరి మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులు ఆత్మన్యూనత భావానికి లోనుకాకుండా ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, స్కాలర్‌షిప్‌లు, ఉపకరణాలను సద్వినియోగం చేసుకుని సాధారణ విద్యార్థులతో సమానంగా రాణించాలని సూచించారు. విద్యలో మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ, పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయులు శ్రీనివాస్, విజయ్, పెంటయ్య, ఐఆర్పీ నిర్వాహకుడు సాయన్న మాట్లాడుతూ, మండల కేంద్రంలోని 'భవిత' సెంటర్‌లో నెలకు రెండుసార్లు ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మెరుగైన వసతులతో నూతన భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం అర్హులైన విద్యార్థులకు చేరేలా ప్రత్యేక బృందం కృషి చేస్తున్నట్లు చెప్పారు. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రస్తుతం పిల్లలు మొబైల్, టీవీ వినియోగం అధికం కావడంతో కంటి చూపు, వినికిడి సమస్యలు పెరిగే అవకాశముందని హెచ్చరించారు. విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ శ్రీహరి, హెచ్ఎం సుజాత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల పాలిట కరెంటు కోతలు

## -2 నుండి 3 గంటలు కోతలు

## -సబ్ స్టేషన్ ముట్టడించిన రైతులు

సదాశివనగర్, మార్చి 17 (ప్రజాజ్యోతి)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మాజీ వాడి సబ్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు కరెంట్ కోతలు విధిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం సబ్ స్టేషన్ ను ముట్టడించారు.

మూడేగం, పద్మాజీ వాడి రైతులు తమ పంట పొలాలకు కరెంటు సరఫరా రెండు నుండి మూడు గంటలు కోతలు విధిస్తున్నారని ఆరుగాలాలు కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన పంటలు కరెంట్ కోతల ద్వారా ఎండిపోయే పరిస్థితి నెలకొందని రైతులు విద్యుత్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు వ్యవసాయానికి కరెంటు కోతలు లేకుండా కరెంటు సరఫరా చేయాలని సబ్ స్టేషన్ ను ముట్టడించారు రైతుల పాలిట కరెంటు కోతలు శాపంగా మారింది ఇకనైనా పై అధికారులు స్పందించి కరెంటు కోతలు లేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పద్మజ వాడి, మూడేగం రైతులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలు మెరిసిన ముత్యం : అక్సం



బాన్సువాడ ఆర్ సి మార్చి 17 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలానికి చెందిన మొహమ్మద్ అక్సం డాన్ బాస్కో ఇంటర్నేషనల్ స్కూల్లో 5వ తరగతి చదువుతున్నాడు. 6వతరగతి నవోదయ ప్రవేశానికి అర్హత సాధించాడు. దీనితో పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులలో ఉన్న టాలెంట్ నీ గమనించిన ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతులు అవుతున్నారని గ్రామస్తులు పేరెంట్స్ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# కాలభైరవ స్వామికి సింధూర పూజలు





రామారెడ్డి మార్చి 17 (ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలోని పవిత్రమైన పుణ్యక్షేత్రం ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి వారికి మంగళవారం సందర్భంగా ప్రత్యేక సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. తదుపరి మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, పూజారి శ్రీనివాస్ శర్మ, మణిశర్మ, సహాయకులు నాగరాజు, భరత్, రెన్నోవేషన్ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానం కోసం రూ.50 వేల విరాళం

## యువతకు సర్పంచ్ మమ్మాయి రేణుక -సంజీవ్ యాదవ్ అండ

గాంధారి మార్చి 17 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రం లో క్రీడా మైదానం అభివృద్ధి కోసం యువత చేస్తున్న కృషికి మద్దతుగా సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్ రూ.50,000 విరాళాన్ని అందజేశారు. గ్రామంలో క్రీడా వసతులు మెరుగుపడితే యువత ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, యువత క్రీడల్లో ముందుకు రావాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో క్రీడా మైదానం ఏర్పాటుతో యువతకు మంచి అవకాశాలు కలుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత తరపున సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో క్రీడా వాతావరణం అభివృద్ధి చెందాలని, మరిన్ని మంది దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు.



# అక్రమ ఇసుక రవాణా

### అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ప్రజలు ఆగ్రహం

**మద్నూర్ మండలం (ప్రజాజ్యోతి) మార్చి 17**

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండల సిర్పూర్ గ్రామ పరిధిలోని మజీరా నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ట్రాక్టర్లు ఉపయోగించి పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను పూర్తిగా పక్కన పెట్టి కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా కారణంగా వాగు పరిసర ప్రాంతాల్లో పర్యావరణానికి కూడా తీవ్ర నష్టం కలుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గమనించి నప్పటికీ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం



చూపుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే సిర్పూర్ మజీరా నది నుంచి జరుగుతున్న ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు.

జూ

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ముగింపు.



**గాంధారి, మార్చి 17 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయని వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి ఆదేశాల మేరకు ఈ ఎంపిక పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల్లో బాలికల విభాగంలో సాయి చెల్సియా రాథోడ్, అశ్విని, బాలుర విభాగంలో ఆశ్రిత్ గౌతమ్ జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 28న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిర గాంధీ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపిక పోటీల నిర్వహణలో వ్యాయామ ఉపాధ్యాయులు జైత్రం, సుజాత పాల్గొన్నారు.

# రైతు నేస్తం



**మాచారెడ్డి మార్చి 17. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా గ్రామంలో గల రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ పథకంలో ఉన్న రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులకు మన వ్యవసాయ శాఖ మంత్రి అయిన తుమ్మల నాగేశ్వర్ రావు నామ్ రైతులకు ఫార్మర్ కిడ్స్ మరియు సాయిల్ హెల్త్ కార్డ్ లు పంపిణీ చేయటం జరిగింది .అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించడం జరిగింది. అలాగే యూరియా బుకింగ్ యాప్ పైన అవగాహన కల్పించడం జరిగింది మరియు ఆధునిక వ్యవసాయం లో భాగంగా డ్రోన్ లను వ్యవసాయంలో ఎలా ఉపయోగించాలో తెలియజేశారు . సైంటిస్టు లు రైతులకు ఉన్న సందేహాలకు పరిష్కారాలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పవన్, ఏఈఓ ప్రభాకర్, ఏ ఈ ఓ రవి అలాగే పథకంలో ఉన్న రైతులందరూ పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణానికి అక్షింతల తయారీ

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి మార్చి 17**

బీబీపేట మండల కేంద్రంలో గల స్కూల్ దగ్గర గల హనుమాన్ మందిరంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణంకు అక్షంతలు ఓలవడం శ్రీ ఆంజనేయ మాల ధారణ స్వాములచే ప్రారంభించడమైనది. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ చేతుల మీదుగా అక్షింతలు ఒలిచి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీర్వాదం పొందాలని కోరడమైనది. ఇట్టి అక్షంతలు ఒలిచే కార్యక్రమం ను ఉదయం, 7.00 గంటల నుండి 11.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి 6.00 గంటల వరకు నిర్వహించబడునని మాల ధారణ స్వాములు తెలియజేయడం జరిగింది.



## రైతు భరోసా నమోదు చివరి తేదీ 25

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 17( ప్రజా జ్యోతి)**



తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకం ద్వారా ఈ యాసంగి సీజన్‌కు ఎకరానికి రూ.6,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తున్నారు.

2026 ఫిబ్రవరి 28 వరకు కొత్త పట్టా పాస్‌బుక్లు పొందిన రైతులు, అలాగే ఇప్పటివరకు రైతు భరోసా పొందని రైతులు నమోదు చేసుకోవచ్చని సిరికొండ మండల వ్యవసాయ అధికారి టి నరసయ్య ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, రైతు భరోసా దరఖాస్తు ఫారం తీసుకుని సిరికొండ మండలంలోని రైతు వేదికలో ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

రైతు భరోసా నమోదు చివరి తేదీ మార్చి 25 కావున మండలంలోని రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నిజమైన దేశభక్తులు

## భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవులు




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 17**

ఇందల్వాయి మండల పిడిఎస్యు ఆధ్వర్యంలో గోడ పత్రికలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా పిడిఎస్యు మండల కార్యదర్శి మున్నా కుమార్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే దేశభక్తిని నింపుకొని చిన్న వయసులోనే దేశభక్తిని నింపుకొని బ్రిటిష్ వారినీ గడగడలాడించిన విప్లవ యువకిశోరం భగత్ సింగ్ అన్నారు విప్లవ యువకిశోరం భగత్ సింగ్ అని అన్నారు. యుక్త వయస్సులోనే దేశం కోసం ఉరితాడునే ముద్దాడిన దేశం కోసం ఉరితాడునే ముద్దాడిన షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవులు షాహిద్ భగత్ సింగ్ రాజ్, సుఖ్ దేవులు నిజమైన దేశభక్తులన్నారు. కానీ నేడు ప్రజలను విద్యార్థులను యువతి యువకులను కులం,మతం, దేవుడు పేరుతో విభజించు పాలించే ఈ రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. తెల్లదొరలను ఎదిరించిన యువకిశోరోల ఆశయ సాధనంతో, నల్ల దొరల అవినీతి పాలనను కూడా ఎండగట్టే విధంగా యువకులు విద్యార్థులు ముందుకు రావాలన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అనే నినాదం భగత్ సింగ్ ద్వారా ప్రతి ఒక్కరం అందిపుచ్చుకొని సమసమాజ స్థాపనకు యువత ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్, లక్ష్మణ్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుర్జల్ తాండ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళం



**గాంధారి, మార్చి 17 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి స్థానిక దాత బస్సీ చందా నాయక్ రూ.51,100 విరాళంగా అందజేశారు. తన తండ్రి రామ్ రతన్ నాయక్ పేరుతో ఈ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబం శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించింది. గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తమ వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, ఉపసర్పంచ్ ఉదల్ సింగ్, గోతి సాయిమాల్, నేరల్ తాండ కాంట్రాక్టర్ బిచ్చమ్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టి లేక తండ వాసులకు తప్పని తిప్పలు

**-నీటి తొట్టి లేక తప్పని తిప్పలు -పట్టించుకోని పై అధికారులు**

**సదాశివనగర్, మార్చి 17 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం తిర్మన్ పల్లి తండలో మంచినీటి తొట్టి లేక త్రాగునీరు వృధాగా పోతుంది. తీర్మాన్ పల్లి గ్రామ పంచాయతీ 8 వ వార్డు తండాలో నీటి తొట్టి లేక మంచినీరు వృధాగా పోతుంది గత ప్రభుత్వాలను ఎన్నిసార్లు మూరపెట్టుకున్న తండావాసులకు నీటితోటి శాపంగా మారింది పై అధికారులు స్పందించి నీటి తోటి నిర్మించాలని కాలనీవాసులు కోరుచున్నారు.



## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ( ఎన్ ఎం ఎస్ ఎఫ్)కార్యక్రమం పై అవగాహన





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 17**

ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ప్రారంభోత్సవ కార్యక్రమం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారజాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ( ఫార్మింగ్ ఎన్.ఎం.ఎన్.ఎఫ్ ) పరిధిలో రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం కల్పించేందుకు కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి , డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్) పద్మావతి , అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీ కృష్ణ కోటేశ్వరరావు , మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ వ్యవసాయ విస్తరణ అధికారి నల్లవెల్లి రామకాంత్ నల్లవెల్లి సర్పంచ్ కన్నె రాజేందర్ ఆత్మ కమిటి మెంబెర్ కుంట గంగారెడ్డి పలువురు రైతులు రైతు వేదిక నల్లవెల్లి నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సహజ వ్యవసాయం ద్వారా పంటల దిగుబడి పెంపుతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఖర్చులు తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు పూదూరి నవీన్ వ్యవసాయ శాఖ మంత్రి తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన అనుభవాలని పంచుకున్నాడు. అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం



అందిస్తున్న సహజ వ్యవసాయ కిట్లను సమర్థంగా వినియోగించి రైతులు ప్రయోజనం పొందాలని కోరారు. ఈ కిట్లు సహజ వ్యవసాయంలో అవసరమైన ప్రాథమిక పదార్థాలు, పద్ధతులపై అవగాహన కల్పించడంలో సహాయపడతాయని తెలిపారు. వాడే మందులు రసాయనాలు ప్రకృతిని బట్టి ఉంటుందని అధికారులు అన్నారు దీనిద్వారా ప్రజలకు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్ పద్మావతి అన్నారు. ప్రజలు ఎరువులపై ఆధారపడకుండా రసాయన ద్వారా మీ పంటను పండించుకోవచ్చని ఆమె అన్నారు

## ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు**



**నిజామాబాద్ రూరల్: మార్చ్, 17 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ డిచ్‌పల్లి క్యాంపస్‌లో మంగళవారం నిర్వహించిన “మెగా జాబ్ ఫెయిర్--2026”ను ఉపకులపతి ఆచార్య టి. యాదగిరిరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నిపుణ హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకారంతో నిర్వహించారు. ఈ జాబ్ ఫెయిర్‌లో 50కు పైగా ప్రముఖ సంస్థలు పాల్గొని ఐటి , ఫార్మా, బ్యాంకింగ్, రిటైల్ తదితర రంగాల్లో 5000కు పైగా ఉద్యోగ అవకాశాలను అందించగా, రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 1200 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నిర్వహించిన ఇంటర్వ్యూలలో 603 మందికి నియామక పత్రాలు అందించినట్లు ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఉద్యోగం రాకపోయినా నిరుత్సాహపడవద్దని, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని అభ్యర్థులకు ధైర్యం నింపారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. నాగరాజు, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్మీ కంపోస్ట్ -- ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 17 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఁ కళాశాలలో ఏకో క్లబ్ ఆధ్వర్యంలో వర్మీ కంపోస్ట్ మరియు ఇంకుడు గుంతల ప్రాధాన్యతపై మంగళవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పడే చెత్త, మధ్యాహ్న భోజన వ్యర్థాలను వృథా చేయకుండా వర్మీ కంపోస్ట్ పిట్స్ ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చే విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. ఈ విధానంతో రసాయన రహిత, స్వచ్ఛమైన ఎరువు తయారవుతుందని తెలిపారు. అనంతరం భూగర్భ జలాల సంరక్షణలో ఇంకుడు గుంతల ప్రాధాన్యతను వివరించారు. వర్షపు నీరు మరియు వృథా నీరు రోడ్లపై వృథా కాకుండా, ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి చేరేలా చేస్తే భూగర్భ జలమట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి కొరతను నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



ఉత్సాహంగా స్పందించి, తమ ఇళ్ల వద్ద కూడా వర్మీ కంపోస్ట్ గుంతలు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి, ఏకో క్లబ్ ఇంచార్జి జమున మేడం, సాయి వినయ్ సార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ కు ఎంపిక



**కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 17, భిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు పట్టణంలో నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థుల మేధస్సుకు పదను పెడుతూ, విద్యారంగంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్న శ్రీ చైతన్య పాఠశాల. పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని నాగారం అక్షర 2026 నవోదయ కు ఎంపికైనట్టు కరస్పాండెంట్ రేణు కుమార్ తెలియజేశారు. రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన అక్షర ఈ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ యాదవ్, ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహణ



**నిజామాబాద్ రూరల్: మార్చి, 17 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ విమెన్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళల సాధికారత, సమాన హక్కుల ప్రాధాన్యతను చాటి చెప్పే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య యాదగిరి రావు మాట్లాడుతూ మహిళా చైతన్యం గ్రామాల నుంచే ప్రారంభమవ్వాలని, అప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, వారి అభివృద్ధికి కుటుంబం, మహిళా సంఘాలు, ప్రభుత్వం సమన్వయంతో చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.

రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి మాట్లాడుతూ స్త్రీ--పురుషులు పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళలు ప్రధాన భాగస్వాములని, వారి శక్తి సామర్థ్యాలను వెలికితీయడం సమాజ బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, విద్య, ఉపాధి, నాయకత్వం వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు. విద్యార్థులు మహిళల హక్కులు, సమాన అవకాశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమం ద్వారా మహిళల పట్ల గౌరవం, సమానత్వం పెంపొందించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విమెన్ సెల్ డైరెక్టర్ డా. భ్రమరాంబిక, యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య రాంబాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆరతి, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాణి, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వర్సిటీ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఉపకులపతి

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 17 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్‌లోని తెలంగాణ యూనివర్సిటీ హాస్టళ్లను ఉపకులపతి ప్రొ. యాదగిరి రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. ఉపకులపతి స్వయంగా భోజనం చేసి ఆహార నాణ్యతను అంచనా వేసి సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టళ్లలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం నిరంతరం అందించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల యూనివర్సిటీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ తనిఖీలో రిజిస్ట్రార్, చీఫ్ వార్డెన్, వార్డెన్లు, సీఓఈ, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి 44పై ప్రమాదాల నివారణకు 10 బ్రీత్ అనలైజర్లు అందజేత

**నిజామాబాదు రూరల్: మార్చ్, 17 (ప్రజా జ్యోతి )**

జాతీయ రహదారి 44పై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కీలక చర్యగా సేవ్ లైఫ్ ఫౌండేషన్ సహకారంతో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం 10 బ్రీత్ అనలైజర్లను పోలీసులకు అందజేశారు. ఢిల్లీకి చెందిన ఈ సంస్థ రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ప్రమాదాల నివారణకు నిరంతరం కృషి చేస్తోంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బ్రీత్ అనలైజర్ల ద్వారా వాహనదారులను తనిఖీ చేసి మద్యం సేవించిన వారిని గుర్తించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్-- నిజామాబాద్ మధ్య ఉన్న జాతీయ రహదారి 44పై ప్రమాదాల నియంత్రణకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. ఇలాంటి చర్యల ద్వారా రహదారులపై కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ నియమాలను అమలు చేయడం సులభమవుతుందని, తద్వారా ప్రమాదాలు మాత్రమే కాకుండా మరణాల సంఖ్యను కూడా తగ్గించడమే లక్ష్యమని కమిషనర్ స్పష్టం చేశారు. రహదారి భద్రత విషయంలో ప్రతి వాహనదారు బాధ్యతగా



వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) జి. బస్వారెడ్డి, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు నూర్ కేతర్పాల్, వర్ష, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, సీఐ ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి మార్చ్ 17**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోభారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ మరియు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ భీంగల్ తహసీల్దార్ కార్యాలయం ముందర నిరసన వ్యక్తం చేస్తూ ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఈ సందర్భంగా భీంగల్ మండల అధ్యక్షులు ఆరె రవీందర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందర మోసపూరితమైన 420 హామీలు ఇచ్చి గద్దినెక్కిన తర్వాత ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరుచుకొని వెంటనే పెంచుతానన్న అన్ని రకాల పెన్షన్లను పెంచలని, అర్హులైన యువకులకు నిరుద్యోగ భృతి కల్పించాలని, రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని, రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, చదువుకుంటున్న విద్యార్థినిలకు ఇస్తానన్న స్కూటీలు ఇవ్వాలని, కల్యాణలక్ష్మి పథకంలో ఇస్తానన్న తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో కుప్కల్ గ్రామ సర్పంచ్ నర్సింగరావు, పురానిపేట ఉప సర్పంచ్ తోట హరికృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి బిర్రు రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఈర్ల మహేందర్, కార్యదర్శి రజనీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు శెట్టి ప్రేమ్చంద్, సీనియర్ నాయకులు కొట్టాల అశోక్, ధర్పల్లి మహిపాల్, దినేష్, హరిప్రసాద్, తోట రమేష్, చెప్పాల సునీల్, సుదర్శన్, హర్షవర్ధన్, నవీన్, భాగ్యరాజ్, ఆదిత్య బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




## కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు.

**రెంజల్, మార్చ్ 17(ప్రజాజ్యోతి ):**

: రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నియమా, నిష్టలతో చేపట్టే ఉపవాస దీక్ష లు విరమింప చేపట్టే భాగంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సామియా గార్డెన్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొబిన్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ పండుగ కులామతాలకు సామరస్యానికి, సహనానికి ప్రతీక అని గుర్తు చేశారు. ఉపవాసం ద్వారా పేదల పట్ల కరుణభావం పెంపొందుతుందని అలాగే దానధర్మాలు సోదరాబావలు బలపడుతయని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెలరోజులు పాటు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టి నెలవంకలను దృష్టిలో పెట్టుకొని రంజాన్ పండుగను సోదరి భావంతో ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఘనంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సాటాపూర్ మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సాయరెడ్డి, సురేందర్ గౌడ్, సాయిబాబాగౌ డ్, వీరన్న గుట్ట మాజీ సర్పంచ్ వినోద్, జావిద్, బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైని కిరణ్, సిహెచ్ రాములు, తాహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎస్సై చంద్రమోహన్, సర్పంచులు గియాజోద్దీన్, తెలంగాణ శంకర్, మల్లేష్, రెమ్మ భానుచందర్, ఉప సర్పంచులు కుద్దూస్, అఫ్జల్, యోగేష్ పటేల్, ఎమ్మెల్ రాజు, అజం ఖాన్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.



## అక్రమ టేకు దుంగల రవాణా పట్టివేత

**నిజామాబాద్ రూరల్: మార్చ్, 17 (ప్రజా జ్యోతి)**

సిరికొండ రేంజ్ పరిధిలో అటవీ శాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను పట్టుకున్నారు. పందిమడుగు గ్రామ బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నం. 484 నుంచి టేకు దుంగలను ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో టీఎస్ 23 బి 3768 నంబర్ గల ట్రాక్టర్ను చీమనుపల్లి గ్రామ సమీపంలో పట్టుకుని తనిఖీ చేయగా, అనుమతి లేకుండా 18 టేకు దుంగలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ట్రాక్టర్తో పాటు దుంగలను స్వాధీనం చేసుకుని సిరికొండ పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎఫ్ఆర్వో కె. నర్సింగరావు తెలిపారు. ఘటనలో జినిగాల తాండకు చెందిన ఎం. బన్నాజీ, బి. తిరుపతిపై అటవీ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ చర్యలో డిప్యూటీ ఎఫ్ఆర్వో ఎస్. గంగారాం, సెక్షన్ ఆఫీసర్ జి. కృష్ణగీత్, బీట్ అధికారులు పి. సరిత, ఎస్ హరీష్, కె. మల్లేష్, బేస్ క్యాంప్ సిబ్బంది గోపాల్, శేఖర్ పాల్గొన్నారు.



## మానవతా సదన్ విద్యార్థులకు పోలీసుల సేవా కార్యక్రమం



**నిజామాబాద్ రూరల్: మార్చ్, 17 (ప్రజా జ్యోతి )**

నిజామాబాద్ డిచ్పల్లిలోని తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ పి. సత్యనారాయణ ఆదేశాల మేరకు అన్యువల్ రిఫ్రెషర్ కోర్స్లో భాగంగా 'సి' కంపెనీ అధికారులు, సిబ్బంది డిచ్పల్లిలోని మానవతా సదన్ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్బుక్స్, పెన్లు, పండ్లు పంపిణీ చేసి వారికి అవసరమైన సహాయాన్ని అందించారు. విద్యార్థులతో మమేకమై వారి చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ప్రోత్సాహం అందించారు. పోలీసులు సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి మార్చ్ 17**

భీంగల్ పట్టణంలోని విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘం లో మంగళవారం ప్రతి సంవత్సరం ఉగాదికి ముందు పాత కార్యవర్గం గడువు ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది. పోటా పోటీగా ఉత్కంఠగా సాగిన ఎన్నికలో విశ్వబ్రాహ్మణ మను,మయ సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ముప్పారపు శ్రీధర్, కోశాధికారిగా కోటగిరి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా దడివి గంగాధర్, పెల్లి పెద్దలుగా దేవాయి రాజశేఖర్, రాగి రవి, దడివి రాజీన్ కుమార్, నిచ్చెమొల్ల రాము, రాగి రాజేశ్వర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన విశ్వబ్రాహ్మణ కార్యవర్గానికి సంఘ సభ్యులు స్వీట్స్ తినిపించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముప్పారపు శ్రీధర్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## భీంగల్ మున్సిపాలిటీ 1వ వార్డులో మానవత్వం చాటిన అనిల్ ఈరవత్రి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి మార్చ్ 17**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా భీంగల్ మున్సిపాలిటీ 1వ వార్డులో పర్యటించిన అనిల్ ఈరవత్రి , అక్కడ ఉన్న చిన్నారులను చూసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ చిన్నారులు తమ తల్లి అనగా సూర భాగ్యలక్ష్మీ ఔ/శీ సూర గోపి అనారోగ్యం కారణంగా ఆమెని కోలిపోయాం అని తెలపడం తో వారికి ధైర్యం చెప్పడమే కాకుండా ఈరోజు ఆ చిన్నారులకు రూ. 25,000 ఆర్థిక సహాయం అందజేసి తన సేవా భావాన్ని మరోసారి నిరూపించారు. బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, చిన్నారుల భవిష్యత్తు కోసం చేయూత అందించిన అనిల్ ఈరవత్రి కి హృదయపూర్వక అభినందనలు



# బాల్కొండలో ఇఫ్తార్ విందు : సిపి సాయి చైతన్య





**నిజామాబాద్ రూరల్: మార్చ్ 17 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమా మసీద్‌లో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కమిటీ నిర్వహించిన దువాలో పాల్గొని అనంతరం ఉపవాస విరమణ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మపరిశీలనకు, నియమం, సహనం, క్రమశిక్షణకు ప్రతీకమని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా పేదల పట్ల కరుణాభావం పెంపొందుతుందని, దానధర్మాలు, సోదరభావం వంటి విలువలు బలపడతాయని తెలిపారు. అల్లా కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ఆకాంక్షించారు.

అలాగే అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, బాల్కొండ ఎస్సై శైలేందర్, మైనారిటీ నాయకులు, మసీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కమిషనర్ హాజరుకావడం పట్ల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**నాగిరెడ్డిపేట్,మార్చి17(ప్రజాజ్యోతి)**

రంజాన్ పండుగను పురస్కరించుకుని మండలంలోని కేరాఫ్ గోపాల్ పెట్ యూట్యూబ్ ఛానల్ వారు మంగళవారం మండల కేంద్రంలోని మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా కేరాఫ్ యూట్యూబ్ తరపున ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు రంజాన్ ముస్లిం సోదరులకు పవిత్ర మాసమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కేరాఫ్ గోపాల్ పెట్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత ప్రవీణ్ గౌడ్,నటులు తదితరులు పాల్గొన్నారు.

# మొరం రోడ్డు ను ప్రారంభించిన సర్పంచ్

**రెంజల్, మార్చ్ 17(ప్రజాజ్యోతి ):**

రెంజల్ మండల కేంద్రంలో శివాలయం నుండి ఇండియన్ గ్యాస్ గోదాం వరకు వ్యవసాయదారుల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన గ్రామ సర్పంచ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి చేర్చిన రైతుల విన్నపం మేరకు స్పందించి తక్షణమే సి ఆర్ ఆర్ నిధుల నుండి 39 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. మంజూరు చేపట్టిన సిఆర్ఆర్ నిధుల నుండి గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్లు (బుజ్జి) భూమి పూజ కార్యక్రమం చేపట్టి మొరం రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్లు (బుజ్జి) మాట్లాడుతూ గ్రామంలో మిగిలిన వ్యవసాయదారుల పంట పొలాల లింక్ రోడ్లను ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడానికి గ్రామ పెద్దలు, ప్రజలు సహకరించాలని కోరారు ఎన్నో సంవత్సరాలనుండి అభివృద్ధి నోచుకోని శివాలయం నుండి ఇండియన్ గ్యాస్ గోదాం వరకు మెటల్ రోడ్డు కోసం సి ఆర్ ఆర్ నిధుల నుండి మంజూర్ చేపట్టిన ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి గ్రామ పెద్దలు, గ్రామ



ప్రజలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి లలిత హనుమాన్లు (బుజ్జి), ఉప సర్పంచ్ శీలం మానస రాకేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసాని అనిల్, రెంజల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సగ్గు వెంకటి, గ్రామ పెద్దలు శీలం నారాయణరెడ్డి, వికాస్ రెడ్డి, మేకల సాయిలు, దాచేపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## నవోదయ పరీక్షలో ప్రతిభ కనబరిచిన మెల్లకుంట తండా విద్యార్థి

**నాగిరెడ్డిపేట్,మార్చి17(ప్రజాజ్యోతి)**

నవోదయ ప్రవేశ పరీక్షలో ఫలితాల్లో నాగిరెడ్డిపేట్ మండలంలోని మెల్లకుంట తండాకు చెందిన కొర్ర నిహాల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సీటు సాధించినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన కొర్ర వసేందర్ కుమారుడైన నిహాల్ వ్యవసాయ కుటుంభం నుంచి నవోదయ సీటు సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ఉత్తమ ఫలితం సాధించడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## ఎస్సీ కమ్యూనిటీ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు

**ధర్పల్లి: మార్చి/ 18 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల ఎంపీడీవో లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారంఅర్హతలు ఉన్న ప్రతి ఎస్సీ లకు ఉపాధి మార్గాలు చూపించబడును

రాష్ట్ర ప్రభుత్వం 2026- 27 సంవత్సరాల గాను ఎస్సీ కార్పొరేషన్ నుంచి నిధులు మంజూరు అవుతున్నాయి ఎలక్ట్రానిక్ వెహికల్ టూవీలర్ గాని త్రీ వీలర్ గాని ఇప్పించబడును వ్యవసాయ సోలార్ మోటర్ పంపుసెట్ ఇప్పించబడుతుంది ఈ పథకం కుటుంబంలో ఒక్కరికి అంటే రేషన్ కార్డు లో ఒకరికి మాత్రమే ఈ లోన్ ఇప్పించబడుతుంది వీటికి అప్లై చేసుకోవడానికి కులం సర్టిఫికెట్, ఆదాయ ధృవపత్రం సమర్పించాలిఆన్లైన్లో అప్లై చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం ,శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ ఇవి ద్విచక్ర, త్రీ చక్ర వాహనా కోసం అప్లై చేసుకోవాలి సోలార్ వ్యవసాయ పంప్ సెట్ కొరకు పట్టాదారు పాస్ పుస్తకం కనీసం రెండు ఎకరాలు ఉండాలి గత ఐదు సంవత్సరాల లోపు ఎస్సీ కార్పొరేషన్ నుంచి లబ్ధి పొందని వారికి ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం ఎస్సీలకు మాత్రమే వర్తిస్తుంది ముఖ్యంగా బ్యాంకు అంగీకారం ఉండాలి అలా ఉన్నవారు ఈ నేల 17 తేదీ నుండి 24వ తేదీ లోపు అప్లై చేసుకోవాలి వాటి దరఖాస్తులను జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం మొదటి అంతస్తు 102 నంబర్ లొ సమర్పించాలి మిగతా సమాచారం కొరకు ధర్పల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించండి, మీ సేవ సెంటర్లలో కూడా తెలుసుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు



## పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### -డీఎస్పీ శ్రీనివాసరావు

**నాగిరెడ్డిపేట్,మార్చి17(ప్రజాజ్యోతి):**

హిందూ ముస్లింల పవిత్ర పండుగలైన ఉగాది,రంజాన్ వేడుకలను మండలంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఇరు మతాల మత పెద్దలతో,వివిధ రాజకీయ పార్టీల నాయకులకు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు మతసామరస్యంకు ప్రతీకగా నిలుస్తున్నారని,ఇక్కడ ఉగాది సందర్భంగా నల్ల పోచమ్మ అమ్మవారికి పెద్ద ఎత్తున జాతర ఉత్సవాలు జరుగుతాయని,హిందూ ముస్లింలు సోదరభావంతో ఉత్సవాలు జరపడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉగాది ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.. ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజారెడ్డి, ఎస్సై భార్గవ్ గౌడ్, ఇరు మతాల మత పెద్దలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

